










**An Initiative of the High Court for the State of Telangana.**

Under the guidance of Hon'ble Sri Justice P. Naveen Rao, Judge, High Court for the State of Telangana & Administrative Judge of Warangal. District.

# POCSO Court




## Model Courts with Modern Amenities

https://districts.ecourts.gov.in/warangal

## POCSO Courts

The Protection of Children from Sexual Offences (POCSO) Act, 2012 was enacted to provide a robust legal framework for the protection of children from offences of sexual assault, sexual harassment and pornography, while safeguarding the interest of the child at every stage of the judicial process.. The POCSO Act 2012 provides for establishment of Special Courts for the purpose of ensuring speedy trial. The Act seeks to put children first by making it easy to use by including mechanisms for child-friendly reporting, recording of evidence, investigation and speedy trial of offences.

As per the Act, the evidence of the child shall be recorded within a period of thirty days of the Special Court taking cognizance of the offence and the Special Court shall complete the trial, as far as possible, within a period of one year from the date of taking cognizance of the offence. The Act was amended in 2019 to introduce more stringent punishment including death penalty for committing sexual crimes on children, with a view to deter the perpetrators & prevent such crimes against children.

A centrally sponsored scheme for setting up of 1023 Fast Track Special Courts FTSCs) including 389 Exclusive POCSO Courts is implemented by the Department (of Justice (DoJ), for expeditious trial and disposal of rape and POCSO cases.

### Child Welfare Committee

A sexually abused child is considered as "child in need of care and protection" under Juvenile Justice (Care and Protection of Children) Act, 2015. Police officer should therefore inform the Child Welfare Committee about every case under the Act within 24 hours. CWC can appoint a support person for the child who will be responsible for psycho-social well-being of the child. This support person will also liaise with the police, and keep the child and child's family informed about progress in the case. Reporting can be done through toll free number 1098.

### Mandatory Reporting

According to the Act, every crime of child sexual abuse should be reported. If a person who has information of any abuse fails to report, they may face imprisonment up to six months or may be fined or both.

### Legal Aid

Section 40 of the Act allows victims to access legal aid. However, that is subject to Code of Criminal Procedure. In other words, the lawyer representing a child can only assist the Public Prosecutor, and file written arguments if the judge permits.












**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారి**

**చొరవతో**

గౌరవనీయులైన శ్రీ జస్టిస్ పి. నవీన్ రావు,

న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు &

వరంగల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆధ్వర్యంలో.

# పోక్సో న్యాయస్థానము

Meant to fly!

**ఆధునిక సదుపాయాలతో**

**ఆదర్శ న్యాయస్థానాలు**

**https://districts.ecourts.gov.in/warangal**

## పోక్సో న్యాయస్థానము

లైంగిక దాడులు, వేధింపులు మరియు అశ్లీలతల నుంచి పిల్లలను కాపాడుతూ, న్యాయ వ్యవస్థ యొక్క ప్రతి దశలోనూ పిల్లల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశ్యంతో తీసుకురాబడిన చట్టము, ప్రివెన్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ చట్టం, 2012. ఈ చట్టం వేగవంతమైన విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటును సాధ్యపరుస్తుంది. పిల్లలకు స్నేహపూర్వకంగా ఉండే యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఫిర్యాదులు, సాక్ష్యాల నమోదు, దర్యాప్తు మరియు త్వరిత విచారణలను సాధ్యపరచి, పిల్లల ప్రయోజనాలను ముందు వరుసలో ఉంచుతుంది.

ఈ చట్ట ప్రకారం, ప్రత్యేక న్యాయస్థానం నేరం నమోదైన ముప్పై రోజుల వ్యవధిలో బాధిత బాలల సాక్ష్యం నమోదు చేయబడుతుంది. ప్రత్యేక న్యాయస్థానం విచారణను ఒక సంవత్సరం లోపు పూర్తి చేస్తుంది.

2019 లో ఈ చట్టము సవరించబడింది, పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టడానికి మరియు నేరస్తులను అడ్డుకోవడానికి మరణశిక్ష సహా మరిన్ని కఠిన శిక్షలను ప్రవేశపెట్టబడ్డాయి.

పోక్సో వ్యాజ్యాల వేగవంతమైన విచారణ మరియు తీర్పుల కొరకు న్యాయశాఖ, కేంద్రీయ ప్రాయోజిత పథకము ద్వారా 389 ప్రత్యేక పోక్సో న్యాయస్థానాలతో సహా 1023 ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాల ఏర్పాటు చేయబడ్డాయి.

### బాలల సంక్షేమ కమిటీ

జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ ) చట్టం, 2015 ప్రకారం లైంగిక వేధింపులకు గురైన బాలలు 'పిల్లల సంరక్షణ మరియు రక్షణ అవసరం ఉన్న బాలలు ' గా పరిగణించబడతారు. అందువలన పోలీస్ అధికారులు ఈ చట్టానుసారం నమోదైన ప్రతి కేసు గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి తెలియచేయాలి. అట్టి బాలల కోసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఒక సహాయకుడిని ఏర్పాటు చేయాలి మరియు ఆ కమిటీ ఆ బాలిక/బాలుడి శ్రేయస్సు బాధ్యత వహిస్తుంది. సహాయక వ్యక్తి పోలీస్ వారితో సంప్రదింపులు జరిపి, కేసు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు బాధిత బాల/బాలికల యొక్క తల్లిదండ్రులకు తెలియజేస్తారు. 1098 రుసుము రహిత నంబరు ద్వారా రిపోర్టింగ్ చేయవచ్చు.

### తప్పనిసరి రిపోర్టింగ్

ఈ చట్ట ప్రకారం, పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన ప్రతి నేరాన్ని రిపోర్ట్ చేయాలి. ఎవరైనా ఒక వ్యక్తి వద్ద నేర సంబంధిత సమాచారం ఉండి, రిపోర్టు చేయకుంటే ఆ వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ కలిపి విధించవచ్చు.

### న్యాయ సహాయం

ఈ చట్టములోని సెక్షన్ 40, బాధితులు న్యాయ సహాయం పొందే వీలు కల్పిస్తుంది. అయితే, అది క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కు లోబడే ఉంటుంది. మరో మాటలో చెప్పాలంటే, బాలల తరపున వాదించే న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు మాత్రమే సహాయం చేయగలడు. అంతేగాక న్యాయమూర్తి అనుమతితో వ్రాతపూర్వక వాదనలు దాఖలు చేయగలడు.